# విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన




**ఫీల్డ్ విజిట్‌లో విద్యార్థులు**

**మధిరరూరల్:** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం క్షేత్రస్థాయి పర్యటన (ఫీల్డ్ ట్రిప్) చేశారు. మండలంలోని మాటూరు గ్రామ సమీపంలో ఉన్న హెచ్ఎస్వీ గ్రూపు పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశ్రమలో తయారవుతున్న ఉత్పత్తులను గమనించారు. డిష్ వాషర్స్, హోం క్లీనర్స్, అగరబత్తులు, వాషింగ్ మిషన్ లిక్విడ్స్, పౌడర్స్, డిటర్జెంట్స్ తదితర ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కావాల్సిన సదుపాయాలను, రుణ సౌకర్యం పొందవలసిన విధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్‌లో స్వయం ఉపాధి పొందే విధంగా హెచ్ఎస్వీ గ్రూప్ అధినేత సృజన పరిశ్రమ ఏర్పాటు, విధి విధానాలు, నిర్వహణ తదితర విషయాల గురించి వివరించారు. ఈ పరిశ్రమలో తయారవుతున్న ఉత్పత్తులను తక్కువ ధరలకే ప్రజలకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏఎల్ఎన్ శాస్త్రీ, అధ్యాపకులు జి.అరుణ, ఎస్.ఇందిర, పి.సుజాత, పి.వీరన్న, అఫ్రోజ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**జేవీఆర్ కళాశాలలో..**

**సత్తుపల్లిటౌన్:** సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్ అనుమతితో తెలుగువిభాగాధిపతి డాక్టర్ ఎం.మాధవి ఆధ్వర్యాన విద్యార్థుల స్టడీ ప్రాజెక్టులో భాగంగా సత్యంపేట గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యక్ష పరిశీలనగా ఈ గ్రామాన్ని ఎంచుకొని ఆ పేరు రావటానికి కారణమైన సత్తెమ్మతల్లి గ్రామదేవత ప్రాముఖ్యతను తెలుసుకోవటానికి విద్యార్థులతో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో విద్యార్థులు స్వప్న, దివ్య, దుర్గాభవాని, దీపిక పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన




ఫీల్డ్ ట్రిప్‌లో పాల్గొన్న విద్యార్థులు

మధిర టౌన్ మార్చి 14 (ప్రభ న్యూస్): మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం క్షేత్రస్థాయి పర్యటన (ఫీల్డ్ ట్రిప్) చేశారు. మండలంలోని మాటూరు గ్రామ సమీపంలో ఉన్న హెచ్ఎస్ వి గ్రూపు పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరిశ్రమలో తయారవుతున్న ఉత్పత్తులను గమనించారు. పరిశ్రమలో తయారవుతున్న డిష్ వాషర్స్, హోం క్లీనర్స్, అగరబత్తులు, వాషింగ్ మిషన్ లిక్విడ్స్, పౌడర్స్, డిటర్జెంట్స్ తదితర ఉత్పత్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన సదుపాయాలను, రుణ సౌకర్యం పొందవలసిన విధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్ లో స్వయం ఉపాధి పొందే విధంగా హెచ్ఎస్ వి గ్రూప్ అధినేత స్వాతి పరిశ్రమ ఏర్పాటు, విధి విధానాలు, నిర్వహణ తదితర విషయాల గురించి వివరించారు. ఈ పరిశ్రమలో తయారవుతున్న ఉత్పత్తులను తక్కువ ధరలకే ప్రజలకు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎల్ఎన్ శా అధ్యాపకులు జి అరుణ, ఎస్ ఇందిర, పి సుజాత, వి వీరన్న, అశోక్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థుల క్షేత్రపర్యటన

సత్తుపల్లి, మధిర గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సీహెచ్‌సీలోని డయాలసిస్ కేంద్రంలో గురువారం క్షేత్ర పర్యటన చేయించారు. డయాలసిస్ ఇన్‌ఛార్జి, సీనియర్ టెక్నీషియన్ వినోద్‌పాల్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులు రావడానికి ప్రధానంగా ఆహారపు అలవాట్లే కారణమన్నారు. ✦ రుద్రాక్షపల్లి పంచాయతీ సత్యంపేటను జేవీఆర్ కళాశాల విద్యార్థులు తెలుగు ప్రాజెక్టు పర్యటనలో భాగంగా సందర్శించారు.
✦ మాటూరులోని హెచ్ఎస్‌వీ పరిశ్రమను మధిర ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు పరిశీలించారు.



మాటూరు పరిశ్రమలో ఉత్పత్తుల గురించి తెలుసుకుంటున్న విద్యార్థులు